విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 9 నవంబరు, 2024. 4 పేజీలు

ఆర్‌ఎస్‌ఆర్‌లో న్యూస్ లెటర్ ప్రారంభం

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శు క్రవారం సాయంత్రం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ "ఎలెక్ట్రాన్" పేరుతో న్యూస్ లెటర్ ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ న్యూస్ లెటర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి అన్ని వివరాలు అంటే సెమిస్టర్ వైజ్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అన్ని కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్లేస్ మెంట్ సెల్ కండక్ట్ చేసినటువంటి వివరాలు సెమినార్స్, వర్క్ షాప్స్ తదితర వివరాలు ఈ న్యూస్ లెటర్ నందు పొందుపరచడం అలాగే పిల్లలకు అందజేయడం యూనివర్సిటీ వారికి తెలియ జేయుటకు ఎంత గాను దోహదపడుతుందని తెలిపారు. ఈ న్యూస్ లెటర్ ను కళాశాల ఏవో ఆర్‌వి రమణారెడ్డి, ఈసీ ఈ హెచ్ఓడి సునీల్ రెడ్డి మరియు అన్ని విభాగాల అధిపతులు కలిసి ఓపెన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలి

-అన్ని శాఖలు తమ సేవలను మెరుగుపరచాలి- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర–బుచ్చిరెడ్డిపాలెం :కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీహరి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంనకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పలు శాఖలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు అన్ని శాఖలు తమ సేవలను మెరుగుపరచాలని సూచించారు. కోవూరు నియోజకవర్గంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని తమ దృష్టికి తీసుకుని వస్తే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా పదో తరగతిలో ఉత్తీర్ణులైన 15 మందిని ఎన్నుకొని వారికి క్యాష్ ప్రైస్ బహుమతులను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రతి సబ్జెక్టులో ఎవరైతే వందకు వంద ఉత్తీర్ణత సాధిస్తారో వారికి కూడా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రాష్ట్రంలోనే సర్వేపల్లి నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శు క్రవారంవెంకటాచలం మండలం చెముడుగుంట సమీపంలోని శ్రీడ్స్ కల్యాణ మండపంలో గిరిజనుల ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, జిల్లా, మండలస్థాయి అధికారులు హాజరై గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. సర్వేపల్లి నియోజకవర్గం 5 మండలాల నుంచి గిరిజనులు భారీగా తరలివచ్చారు. గిరిజనుల అర్జీలు ఆన్ లైన్ నమోదు కోసం 15 ప్రత్యేక కౌంటర్లు, ఆధార్ కార్డుల నమోదు కోసం ఐదు ప్రత్యేక కౌంటర్లు, 25మంది సచివాలయ ఉద్యోగులతో హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సోమిరెడ్డి అన్నారు. గిరిజనులకు అన్ని సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా సోమిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు తదితర ధ్రువీకరణ పత్రాలు లేని గిరిజనులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచి పేదరికం నుంచి ఆయా కుటుంబాలు బయటపడేందుకు విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు సోమిరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎస్‌సి, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా పక్కదారిపట్టించి గిరిజనులకు మొండిచెయ్యి చూపిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణ రాయితీ పథకాలను కూడా అమలుచేయలేదని మండిపడ్డారు. అమాయక గిరిజనుల భూములను కూడా పెద్ద ఎత్తున ఆక్రమించేసారని, ఫ్రీ హోల్డ్ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వీటన్నిటిపై విచారించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పారు. పారిశ్రామిక వేత్తలు, దాతలు, మిత్రుల సహాయ సహకారాలతో సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న

వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం

- ప్రత్యేక ఆకర్షణగా అయోధ్య రామాలయం -త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ముందుగా మైదానానికి వచ్చిన వేమిరెడ్డి దంపతులకు, వేమిరెడ్డి కోటారెడ్డి గారికి కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని పూజ నిర్వహించి ఆశీసులు అందుకున్నారు. అనంతరం స్పటిక లింగానికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం చేశారు. శ్రీ త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. గత 8 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షానికి ఇబ్బంది పడకుండా భారీ షెడ్లు నిర్మించామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం, ఆకాశ దీపం, లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. వ్రేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి వస్తున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం జరుగుతుందన్నారుజ. ప్రతి సంవత్సరం విష్ణువు, శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ నమూనా, అయోధ్యలోని రామాలయం నమూనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు 20 అడుగుల ఎత్తున్న శివుడి విగ్రహాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతోపాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికీ విష్ణువు, శివుడి ఆశీసులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.

నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

(మొదటి పేజీ తరువాయి) కుటుంబాల ఆర్థిక పరిపుష్టికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సోమిరెడ్డి స్పష్టం చేశారు గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలివచ్చారు. ఆయా మండలాల ప్రత్యేక కౌంటర్ల వద్ద అర్జీలను ఆన్లైన్ చేయించుకుని అధికారులకు అందజేశారు. ఎక్కువగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అర్జీలు అందజేశారు. చాలామంది గిరిజనులు ఆధార్ కార్డులు , జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని అర్జీలు అందజేశారు. తమ భూములను కొంతమంది ఆక్రమించారని, ఆ భూములను తమకు ఇప్పించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు కూడా మంజూరు చేయాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమల, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు గంగాభవాని, హేనాసుజన్, వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్‌శాఖల ఎస్‌ఈలు అశోక్‌కుమార్, వెంకటరమణ, విజయన్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపిడివో కల్పన, తహశీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కావలిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర -కావలి: రెండవ శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, కరెంటు సరఫరా ఉండదని చెట్ల కొమ్మలు వైర్ల మీద పడకుండా కొమ్మలను కొట్టడం కొరకు, లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులు కొరకు, సబ్ స్టేషన్ల మెయింటినెన్స్ కొరకు ఆపుతారన్నారు. ప్రజలు అవసరాలను బట్టి ముందుగానే జాగ్రత్త పడాలని ఏఈ వై .వసంతరావు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇసుక ట్రాక్టర్

విశాలాంధ్ర-అనంతసాగరం :ద్విచక్ర వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన అనంతసాగరం మండలం యాకర్లపాడు గ్రామం జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బద్వేల్ సుమిత్ర నగర్ కు చెందిన వెంకటేశ్వర్లు పెంచలకోన వైపు వెళుతుండగా పడమటిఖమ్మంపాడు నుండి బద్వేలు వైపునకు వెళుతున్న ఇసుక ట్రాక్టర్ అటుగా వస్తున్న మోటార్ సైకిల్ వాహనాన్ని ఢీకొనడంతో స్కూటరిస్ట్ వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతుని వివరాలను అతని కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలంలోని మోపాడు గ్రామంలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులు (గ్యాప్) పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగినది.రాము మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనల మేరకు సాగు చేసుకోవాలని ,రైతును శాస్త్రవేత్తగా చేయడమే దీని ఉద్దేశం అని తెలియజేసారు.మోపాడు గ్రామ పరిధిలో వరి రకం కె ఎన్ ఎం 1638 నారుమడి మరియు నాట్లు వేస్తున్నారని, కావున రైతులు నారు నాటే వారం రోజుల ముందు నారుమడిలో ఒక సెంటు లో 160గ్రాముల కర్బోఫ్యురెన్ 3జి గుళికలు వేసుకొని నాటుకొనినచో మోము పిప్పి పురుగు మరియు ఉల్లికోడు నుండి కాపాడుకోవచ్చని సూచించారు, అలాగే 20 నుండి 25 రోజుల నారుని నాటాలని తెలిపారు.వరి నాటే ముందు చివరి దుక్కిలో యూరియా 50 కేజీలు, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 150 కేజీలు లేదా డి ఎ పి 50 కేజీలు ,మ్యూరేట్ అఫ్ పొటాష్ 30 కేజీలు వేసుకోవాలని తెలియజేసారు.ప్రతి 2మీ లకు 20 సెంటి. మీ చొప్పున కాలి బాటలు తీసుకోవాలని సూచించారు.తదుపరి డ్రమ్ సీడర్ తో వేసిన వరి పొలాలను పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జె.జ్యోతి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సుడోమొనాస్ 10గ్రాములు లేదా కార్బన్ డైజిమ్1.5 గ్రాములు ఒక కేజి విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకొనినచో తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చని సూచించారు.ప్రకృతి వ్యవసాయ అధికారిని డి. ధనమ్మ మాట్లాడుతూ ఆవు మూత్రం, ఆవు పేడ తో బీజామృతం తయారు చేసుకొని విత్తన శుద్ధి లేదా నారు శుద్ధి చేసుకొని నాటినచో భూమి నుండి, విత్తనం నుండి వ్యాపించే శిలీంద్రాల తెగుళ్ల బారి నుండి కాపాడుకోవచ్చని సూచించారు, ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ పి. మాధవ మాట్లాడుతూ ఎ టీ మ్ మోడల్ లో పలు రకాల తృణ/చిరు ధాన్యాలు వేసుకొన్నట్లైతే రైతు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చని, అలాగే సేంద్రీయ పొటాష్, సేంద్రీయ డి ఎ పి గురించి వివరించారు, కందుకూరు రైతు బజారులో అన్ని రకాల కషాయాలు అందుబాటులో వున్నాయని తెలియజేసారు.పై కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాయాంక్, మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ.రమణయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-మనుబోలు : స్థానిక మనుబోలు మెయిన్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ ఎస్ వేణుగోపాల్ రెడ్డి. పిల్లలను ఉద్దేశించి చదువు ప్రాముఖ్య తలో భాగంగా రోజూ పాఠశాలకు రావాలని అత్యవసర పరిస్థితుల్లో తప్ప సెలవు తీసుకోకూడదని చెప్పారు. స్కూల్లో మొత్తం 10 మంది విద్యార్థులు ఉండగా అందులో 5 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అవడానికి కారణం తెలుసుకుని అనారోగ్యం వల్ల రాలేకపోయారని విద్యార్థులు చెప్పగా అలాగే ఆరోగ్యానికి సంబంధించి కూడా జాగ్రత్తగా ఉండాలని మరియు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎన్. జయ రామయ్య, మరియు ఎంఈఓ సిబ్బంది శేషు ,రమేష్ పాల్గొన్నారు.

శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మనుబోలు: స్థానిక తూర్పు వీధిలో వెలసియున్న శివాలయంలో కోటి సోమవారం పర్వదినం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ శివపార్వతులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ఆమంచర్ల సుధాకర్ రెడ్డి ఉభయ దాతగా వ్యవహరించారు. అనమాల ప్రభాకర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాకాణితో ఆదాల భేటీ

విశాలాంధ్ర -బ్యూరో నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అనేక అంశాలపైన, జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం దిశగా చర్యలు చేపట్టే అంశాలపైన సుదీర్ఘంగా చర్చిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లిరెడ్డి కోట రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దిపూడి రవీంద్ర, యేసునాయుడు, నరసింహ రావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, శ్రీఆదిత్య, నవీన్ తదితరులు ఉన్నారు.

ది నెల్లూరు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నెం:2319
H. O: 16/1245, గాంధీనగర్, పొగతోట, నెల్లూరు- 524001
B.O: 25/2/702, వేదాయపాళెం బస్టాండ్ సెంటర్, నెల్లూరు. 524004
ఫోన్: 0861 - 2326536, 0861 - 2336536

బంగారు నగల వేలం ప్రకటన

ది నెల్లూరు కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెల్లూరు నందు శ్రీమతి ఇస్కా రుక్మిణమ్మ భర్త ఇస్కా వెంకటరమణారెడ్డి గారు బంగారు వస్తువులను తనఖా ఉంచి అప్పు తీసుకొని వున్నారు. బంగారు నగలను విడిపించుకొనమని నోటీసు ఇవ్వబడినది. బ్యాంకు సిబ్బంది అప్పుదారుల ఇంటి వద్దకు వెళ్ళి నగలను విడిపించుకొనమని తెలియజేయడమైనది. కానీ ఇప్పటివరకు ఋణమును చెల్లించి నగలను వాపసు తీసుకొనలేదు. కనుక ఈ ప్రకటన ద్వారా తెలియజేయుట ఏమనగా తేది: 21.11.2024 గురువారము ఉదయం 11.00 గం॥లకు బ్యాంకు హెడ్ ఆఫీసు నందు బంగారు నగలను బహిరంగ వేలము వేయబడును. పై వేలము జరుపు విషయములో ఏమైనా మార్పులు చేయుటకు గానీ వేలము నిలుపుదలను చేయుటకు గానీ బ్యాంకువారికి అధికారము కలదు.

వ.నెం	ఖాతా నెం	అప్పుదారుని పేరు చిరునామా	తీసుకున్న తేది	తీసుకున్న మొత్తం	బంగారు (గ్రాములలో)
1	36583/జెఎల్	శ్రీమతి ఇస్కా రుక్మిణమ్మ శ్రీనివాసనగర్, 1వ వీధి మైపాడుగేటు, నెల్లూరు	16.08.2023	రూ.1,03,000/-	30.000

సం/- బ్యాంకు సి.ఇ.ఓ ఐ/సి

సాయిబాబా ఆలయంలో ఘనంగా పల్లకి సేవ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం రాత్రి స్వామివారికి ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకిని తమ భుజాలపై ఉంచుకొని సాయి నామస్మరణ చేస్తూ గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.సాయి భక్త భజన బృందం వారిచే భజనలు నిర్వహించారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన పాపన్న పెంచల నరసయ్య,లక్ష్మమ్మ దంపతులు కుమారుడు సుమన్,అనిత మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక గిరిజన పరిష్కార వేదికకు తరలిన గిరిజనులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు వెంకటాచలం మండలం శ్రీజ్ఞి ఫంక్షన్ హాల్‌కు మండలంలోని పలు గ్రామాలు నుండి గిరిజనులు తరలి వెళ్లారు. శుక్రవారం సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సోమిరెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక గిరిజన సమస్యల పరిష్కార వేదికకు మండలంలోని దొరువుల పాలెం పంచాయతీలోని మిట్టపాలెం నుండి 37 మంది, దొరువుల పాలెం నుండి 26 మంది తమ సమస్యలు పరిష్కరించాలంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆనంద్‌కి వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా 20 ఏళ్లకు ముందు కట్టిన తమ ఇల్లు స్లాబులతో సహా ఊడి పడిపోతున్నాయని వాటిని తిరిగి వాటి స్థానంలో కొత్త నిధులను నిర్మించి ఇవ్వాలని, ఆధార్ కార్డులు లేవని, రేషన్ కార్డులు లేవని అంటూ వారు అర్జీలు సమర్పించడం జరిగింది. ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉంటే మాత్రమే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉంది. అయితే గిరిజనులకు అనేకమందికి నేటికీ ఆధార్ కార్డు లేకపోవడం విచారకరమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నట్టు దొరువుల్ పాలెం పంచాయతీ నాయకులు మురళీధర్ రెడ్డి, పేర్నాటి రామ్మోహన్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డిలు తెలిపారు. అలాగే మనలోని పలు గ్రామాల నుండి గిరిజనులు వారి సమస్యలు పరిష్కారం కొరకు అర్జీలు ఇవ్వడం జరిగింది.

నేడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కావలి: కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి జన్మదిన వేడుకలను శనివారం అల్లూరులో విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:30 గంటలకు అల్లూరులోని శ్రీ వినాయక స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానులు ర్యాలీగా బయలుదేరి విష్ణువర్ధన్ రెడ్డి నివాసం నందు అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ ను కట్ చేసి విష్ణువర్ధన్ రెడ్డిని కొనియాడుతూ అభిమానులు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి అభిమానులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని గ్రామాలలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ జదరాయ కోరారు. మండలంలో ఉన్న సబ్ స్టేషన్ల నిర్వహణ, విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు, 11 కెవి విద్యుత్తులైన్ల నిర్వహణ, మరియు ఇతర పనుల కొరకై సిబ్బంది పనిచేయుచున్నారని వినియోగదారులు విషయాన్ని గమనించి విద్యుత్ అంతరాయానికి సహకరించాలన్నారు.

డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలం మాచవరం ఎస్టీ కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేయుచున్న అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన మండల ఏఈ షేక్ నాయబ్ రసూల్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎం రమణయ్య తదితరులు ఉన్నారు.

మైనారిటీల సంక్షేమ పథకాల అమలుకై నిధులు కేటాయించాలి:ఆవాజ్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: రాష్ట్రంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ఎన్నికల హామీల లో భాగంగా కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేసేందుకు తగినన్ని నిధులు ఈ బడ్జెట్లో కేటాయించాలని జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆవాజ్ బుచ్చిరెడ్డిపాలెం మండలం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి నాయకులు ముస్లిం మైనారిటీల అభివృద్ధి కొరకు విదేశీ విద్య, దులహన్ పథకం లక్ష రూపాయలు వరకు అమలు, ఐదు లక్షల వరకు మైనారిటీ సబ్సిడీ లోన్లు, ఇమామ్, మౌజనులకు ప్రతి నెల జీతాలు ఇవ్వడం వంటి హామీలు ఇంతవరకు అమలు కాలేదని ఈ బడ్జెట్లో వాటికి నిధులు కేటాయించి సంక్షేమ పథకాలన్నీ అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కేంద్రం ఏర్పాటు చేయనున్న వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా రాష్ట్ర శాసనసభలో కూడా తీర్మానం చేయాలని అప్పుడే రాష్ట్రంలో ఉన్న ముస్లింలకు భరోసా ఇచ్చినట్టు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, బుచ్చిరెడ్డిపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జక్రియ, షేక్ మునీర్, సభ్యులు షరీఫ్, గౌస్ బాషా, అల్లాబక్షు, షబ్బీర్, షఫీ, ఖాలీ రసూల్, నాగూర్ బాషా, నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

ముద్దుమూడిలో జండా ఉత్సవం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం ముద్దుమూడి గ్రామంలో శుక్రవారం గ్రామోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల్లో తిరిగి పూజలు నిర్వహిం చారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఉత్సవం నిర్వహించడం గ్రామ ఆనవాయితీ ప్రతి ఇంటి సహాయ సహకారాలతో ఈ ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. గ్రామం సుభిక్షంగా ఉండేందుకు ఈ ఉత్సవం చేస్తారని కమిటీ తెలిపింది. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జెండా ఉత్సవాన్ని రేవంతం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు పంచి పెట్టారు. గ్రామంలో ఉత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలా జరగడం విశేషం. ఈ కార్యక్రమంలో ముజావర్లు :ఖాజ బాబా, నజీర్, సిరాజ్, జిలాని, నాగూరు, పెదనాగూరు, పకీర్ల బృందం, గ్రామ పెద్దలు: తాడిపత్రి రమణయ్య, తాడిపర్తి బుద్దయ్య, కసుమూర్ పెంచలయ్య, కసుమూరు సుబ్బరామయ్య, అల్వార్ పెంచలయ్య, వెల్లురు సీనయ్య, గంపాల శీనయ్య, తాడిపత్రి గుడ్డి వెంకయ్య, తాడిపత్రి వెంకటేశ్వర్లు, వెల్లూరు నాగరాజు, లంకా రమణయ్య, లంక వెంకయ్య(ఫీల్డ్ అసిస్టెంట్) అలుపూరు కిష్టయ్య (పూజారి) గంపాల మస్తానయ్య, గంపాల సీతయ్య, గ్రామ ప్రజలు ,మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అపార్ ఐడి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, అపార్ ఐడి పూర్తి చేయుటలో కొద్ది పాటి ఇబ్బంది ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందనితెలిపారు. స్కూల్ అటెండెన్స్ యాప్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని సకాలంలో హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరిని సమావేశపరిచి 10 వ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపి సకాలంలో సిలబస్ పూర్తిచేసి, రివిజన్ క్లాసులు నిర్వహించి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ.రవికుమార్ , హెచ్ఎం. రవీంద్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సోషల్ మీడియాపై పెడుతున్న అక్రమ కేసులు గురించి భయపడవద్దు

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణంలో సోషల్ మీడియా పై జరుగుతున్న దమనకాండ కు ఇకపై ఎవరు భయపడవద్దని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పందింటి కామరాజు అనే నన్ను నియమించడం జరిగిందన్నారు.కావలి పట్టణం పరిసర ప్రాంతాలలో సోషల్ మీడియా పై అక్రమ కేసుల పోలీసు వారు నమోదు చేస్తున్న తరుణంలో ఎవరు అధైర్య పడొద్దన్నారు. మీ ఎఫ్ఐఆర్ కాపీలను 41 నోటీసులను మాజీ ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా నియమించారు. అందువల్ల సోషల్ మీడియా వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లయితే ఆ కాపీలను నాకు అందజేయాలని నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందింటి కామరాజు తెలిపారు.

స్కిల్ సెన్సెస్ సర్వేపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- కావలి రూరల్ :కావలి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో స్కిల్ సెన్సెస్ సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అందరూ పంచాయతీ కార్యదర్శులు, అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం ఈ స్కిల్ సెన్సెస్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి పంచాయతీ కార్యదర్శి ఆ పంచాయతీ పరిధిలోని ప్రజలందరిని తప్పకుండా సర్వే చేయాలి. మొబైల్ యాప్ లో ప్రజల వద్దకు వెళ్లి సర్వే చేయాలి. కావలి మండలంలో నూరు శాతం సర్వే చేసేందుకు ప్రతి ఒక్క కార్యదర్శి, సచివాలయాల సిబ్బంది కృషి చేయాలని కోరారు. అందుకు అవసరమైన విధంగా సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణకు సంబంధించి సచివాలయాలకు సంబంధించిన కొంతమంది సిబ్బందిని ఇంత క్రితమే శిక్షణ ఇప్పించడం జరిగింది అన్నారు. కావలి మండలం సచివాలయం నుండి కొంతమంది సిబ్బంది జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకుని ఉన్నవారిని, ఆ శిక్షణ తీసుకున్న వారిచే ఈరోజు మండల స్థాయిలో ఉన్న అన్ని సచివాలయాల సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు వారి ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగిందని కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి తెలిపారు.

రైతు పక్షపాతి ఆచార్య ఎన్జీరంగా

విశాలాంధ్ర -కావలి: రైతు పక్షపాతిగా ఆంధ్రప్రదేశ్లో ఆరు దశాబ్దాల పాటు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఎన్జీరంగా పలువురికి ఆదర్శప్రాయుడని కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నాగరాజు పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీరంగా జయంతి సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు కార్యాలయం ఆవరణలో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు నాగరాజు మాట్లాడుతూ... రైతుల రైతుల సంక్షేమం కొరకు గ్రామీణాభివృద్ధికి నిరంతరం అభివృద్ధి జరగాలని కలలు కన్నా ఆచార్య ఎన్జీరంగా ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ సామాజికవేత్త ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య న్ జి రంగా.. గుంటూరు జిల్లా పొన్నూరులో జన్మించి కేం బ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి 1930 నుండి 1991 వరకు ఆరు దశాబ్దాలు పార్లమెంటు సభ్యుడిగా పనిచేసి జమిందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి నాడు.కీర్తిశేషులు .కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తి గారి తో కలిసి శ్రీకాకుళం నుండి మద్రాసు వరకు రైతు యాత్రను నిర్వహించినారు వారు చేసిన కృషికి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ తో సత్కరించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గా నామకరణ చేసినారు ఈ కార్యక్రమంలో కావలి వ్యవసాయ శాఖ అధికారి ఏ లలిత రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్జీరంగా సేవలను స్మరించుకున్నారు

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన కబడ్డీ ఫైనల్ పోటీలు

విశాలాంధ్ర -కావలి: డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులు జరిగిన అంతర్ జిల్లా స్థాయి అండర్ 19 కబడి పోటీలలో మూడవ రోజు అయిన శుక్రవారం నాడు ఫైనల్ పోటీలలో వెస్ట్ గోదావరి మరియు శ్రీకాకుళం జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో విజేతగా వెస్ట్ గోదావరి గెలిచింది. మొత్తం13 జిల్లాల జట్లు మూడు రోజులపాటు ఆడగా ఫైనల్లో రెండు జిల్లాల మధ్య పోటీ నెలకొంది ఫైనల్ విజేతగా ఈస్ట్ గోదావరి జిల్లా నుంచి విజయ కేతనం ఎగరేశారు. ఈ పోటీలలో మొదటి విజేతగా ఈస్ట్ గోదావరి, రెండో విజేతగా శ్రీకాకుళం, మూడవ విజేతగా నెల్లూరు జెట్లు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవి రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రమేష్ బాబు మరియు , డి.వి.ఈ.వో మధు బాబు, ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, నెల్లూరు జిల్లాఅండర్ 19ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, డివిస్ట్ ఓ రాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ.వై. సత్యనారాయణ, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి టైక్వాండో సబ్ జూనియర్

బాలబాలికల ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణమందు 10వతేదీ ఆదివారం జిల్లా స్థాయి తైక్వాండో సబ్ జూనియర్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించబడునని ప్రకాశం జిల్లా టైక్వాండో కార్యదర్శి అయిన షేక్.అబ్దుల్ సలాం తెలియజేశారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొనవలసినదిగా తెలిపారు .పాల్గొనే క్రీడాకారుల వయసు ఏడు సంవత్సరముల నుండి 11 సంవత్సరంల లోపు ఉండాలి . క్రీడాకారులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ను తీసుకు రావలెను ..ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రకాశం జిల్లాలో కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణంలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు..మరిన్ని వివరాలకు 8686240540 ఫోన్ నెంబర్ను సంప్రదించాలన్నారు.

నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని గిరిజన సమస్యలపై సీనియర్ టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పెషల్ గ్రీవెన్స్ లో నియోజకవర్గ పరిధిలోని గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ముఖ్యమైన ఏడు సమస్యలను ఆయన ముందుకుతీసుకోని రావడం జరిగింది. సర్వేపల్లి గిరిజనుల సమస్యలలో ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్ట్ పవర్ ప్లాంట్స్ వల్ల అనేక ప్రాజెక్టుల వలన ఆ ప్రాంతంలో దాదాపు 3 వేల గిరిజన కుటుంబాలు చేపల వేట ప్రధానంగా జీవించే ఒకప్పటి పరిస్థితి పూర్తిగా కోల్పోయారు వాళ్లకి ప్రత్యామయం చూపించాలని, స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని అలానే వారందరికీ ఆ ప్రాజెక్టులలో ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరుతున్నామన్నారు. అలానే తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ ముకుంటమ్మ గిరిజనకాలనీ 19 మంది గిరిజనుల సిజెఎఫ్ఎస్ భూమిని బాలయోగి గురుకుల పాఠశాలకు అప్పటి క్రీడా శాఖ మంత్రిగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కేటాయించడం జరిగినది.అప్పటి నుంచి ఇప్పటివరకు వారందరికిని నష్టపరిహారం ఇవ్వకపోగా కనీసంప్రత్యామ్నాయ భూమి చూపించలేదు ఈ విషయం పలుమార్లు అధికారుల రాజకీయ నాయకులందరికీ చెప్పినా ఇప్పటికీ పరిష్కారం దొరకలేదు ఇకనైనా పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరుతున్నాం. అలానే గత వైసిపి ప్రభుత్వం తోటపల్లి గూడూరు మండలం మల్లికార్జునపురం వరకవిపూడి చెరువు పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన దాదాపు 26 కుటుంబాలు గత 40 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటుంటే వారందరినీ ఆ భూముల నుంచి తరిమేశారు ఈ విషయం అప్పటి అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించినా ఫలితం లేదు ఇకనైనా ఈ సమస్య ఎమ్మెల్యే సోమిరెడ్డి పరిష్కరించాలి. ఇదేగ్రామానికి చెందిన 110 మంది గిరిజనులకు సిజెఎఫ్ఎస్ భూములు 1984లో ఇచ్చారు వాటికి ఇప్పటికి రాకపోకలకు రహదారి చూపకపోవడం వలన వారందరూ చాలా ఇబ్బందులు పడుతూ డ్రైనేజీ కాలువ కట్టపైనే రాకపోకలు సాగిస్తూ అబాట గుంటలమయంతో ఉండటం వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కనుక ఈ విషయంఅధికారులకు గత ప్రభుత్వానికి అనేక సార్లు చెప్పాం ఆయనను పరిష్కారం కాలేదు కనుక ఇప్పుడైనా ఎమ్మెల్యే దీనికి పరిష్కారం చూపాలి.టి పి గూడూరు మండలం మల్లికార్జునపురం మాచర్ల వారి పాలెం ఇరకనుపల్లి పొందరు కండ్రిగ ఆములూరు మొదలు గిరిజన ప్రాంతాల్లో నీ గిరిజనులు దాదాపు 40 కుటుంబాల వారు ఈదురు బిట్ వన్ సర్వే నంబర్ 242 లో గత 50 ఏళ్లు నుంచి సాగులో ఉంటే వారు ఎవరికని ఇప్పటికినీ పట్టాలు మంజూరు చేయక అదే సర్వే నంబర్లలో కొంతమంది బీసీల పేరుతో దొంగ సర్టిఫికెట్లను పెట్టి ఓసీలు కు మాత్రం పట్టాలు ఇచ్చారని దీనిపైన సమగ్ర విచారణ జరిపి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు కృష్ణపట్నం పోర్ట్ ఏరియాలో పోర్ట్, పవర్ ప్లాంట్స్, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు,అనేక ప్రాజెక్టులు వచ్చిన అక్కడ వాటిల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకపోవడం వలన ఆ ప్రాంతాలలో నివసించే గిరిజనులందరికీ ఉద్యోగాలు ఇప్పించాలి. వరకవిపూడి పంచాయతీ దేవర దిబ్బ గిరిజన కాలనీలో పవర్ ప్లాంట్ వల్ల కాలనీ మొత్తం బూడిద మైమై అక్కడ గిరిజనులు70 కుటుంబాలు వారు అల్లాడుతుంటే గిరిజనులకు నేటికీ పునరావాసం కల్పించలేదు ఎమ్మెల్యే ఇకనైనా వారందరికీ పునరావాసంకల్పించాలని కోరుతున్నాం. అని గిరిజనుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఎమ్మెల్యేఏర్పాటుచేసిన ప్రత్యేక గిరిజనుల గ్రీవెన్స్ లో కోరడం జరిగిందని గిరిజన సంఘ నాయకులు బిసి శేఖర్ తెలిపారు.

లక్ష్మీపురంలో రోడ్లపై మురుగు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని లక్ష్మీ పురంలోని సిమెంట్ రోడ్లు వుయడం జరిగింది. డ్రైనేజ్ కాలువలు లేకుండా సిమెంట్ రోడ్లు వేయడంతో ఇంటిలోని మురుగు నీరు నివా సస్తులు రోడ్డు మీదకు వదలెయడంతో అ మురుగు నీటి లోనే నడవాల్సివస్తుంది. పాఠశాలలకు పోయే పిల్లలు, ప్రజలు అ మురుగు నీటిలోనే నడవాల్సి వస్తుంది. అంతేకాక మురికి నీటి దుర్వాసన భరించలెక పోతున్నామని దోమలు బెడద ఎక్కువైందని, తమకు ఆరోగ్య రక్షణ కల్పించాలని సంబంధిత పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని లక్ష్మీపురంలోని స్థానికులు కోరుతున్నారు.

తప్పులు దిద్దుబాటుకే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-విడవలూరు: భూములు రీ సర్వే జరిగిన దిద్దుబాటుకే రీ సర్వే అని సిబ్బంది తెలిపారు. శుక్రవారం విడవలూరులో గ్రామసభ నిర్వహించారు. రెవిన్యూ పిబ్బంది మాట్లాడుతూ ఈ గ్రామ సభ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే రైతులు 80 అర్జీలు ఇచ్చారని ఎవరైనా పనిమీద ఊర్లకి వెళ్లి ఉంటే వారు మరల తాసిల్దార్ కార్యాలయంలో గాని వీఆర్వో సంప్రదించి అర్జీలు ఇవ్వాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఈ సర్వే ఏర్లు మస్తాన్ భాష విజయ టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి చెమ్మకుల శ్రీనివాసులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి పెద్ద సంఖ్యలో రైతుల పాల్గొన్నారు

ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు

జీ తెలుగులో సరిగమప సీజన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 - ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్ని సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోంది. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచింది. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడండి!సంగీత ప్రియులకు జీ తెలుగు కానుక.. సరిగమప సీజన్ 16 ఈ ఆదివారం నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, మిస్ కాకండి చూడాలన్నారు.

కాఫీ కార్నర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణంలోని జెండా చెట్టు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన" శ్రీ మంజునాథ కాఫీ కార్నర్ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే వారి వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు.